హస్తినాపురంలో శనివారం జరిగిన సాయిచంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు, వర్ధంతిసభలో ప్రసంగిస్తున్న కేటీఆర్. పక్కన వేముల ప్రశాంత్‌రెడ్డి, బాల్క సుమన్, దేశపతి శ్రీనివాస్, సాయిచంద్ సతీమణి రజినీ, పిల్లలు

సాయిచంద్ లోటు పూడ్చలేనిది

సాయి కుటుంబానికి అండగా ఉంటాం

మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు

హస్తినాపురంలో మొదటి వర్ధంతి సభ

వనస్థలిపురం, జూన్ 29: కవి, గాయకుడు వేద సాయిచంద్ లేనిలోటు పూడ్చలేనిదని, ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సాయిచంద్ మొదటి వర్ధంతి సభను హస్తినాపురంలోని జీఎస్సార్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సాయిచంద్ చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో, నిర్మాణంలో సాయిచంద్ పాట ఎంతో ప్రభావం చూపిందని చెప్పారు. ఎక్కడ కేసీఆర్ సభ జరిగినా అక్కడ సాయిచంద్ పాట ఉండేదని గుర్తు చేశారు. గొప్ప కళాకారుడిని బీఆర్ఎస్ పార్టీ, తెలంగాణ సమాజం కోల్పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.

ప్రవహించే నదిలా సాయి మాట, పాట

మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు మాట్లాడుతూ సాయి పాట, మాట ప్రవహించే నదిలా ఉండేదని అన్నారు. ప్రతి సభలోనూ సాయి తన మాట, పాటలతో చైతన్యం నింపేవారని చెప్పారు. చట్టసభల్లో అడుగుపెట్టాలన్న కోరిక సాయికి ఉండేదని, ఆ కోరికను కేసీఆర్ తీరుస్తాడని తమతో అనేవాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, బాల్క సుమన్, రసమయి బాలకిషన్, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు పల్లె రవికుమార్, దేవీ ప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.

ఉద్విగ్నంగా రజినీ ప్రసంగం

సాయిచంద్ వర్ధంతి సభలో ఆయన సతీమణి రజినీ ప్రసంగం ఉద్విగ్నంగా సాగింది. గుండె నిండా దు:ఖంతో ఆమె సాయిచంద్ జ్ఞాపకాలను వివరించారు. అనంతరం సాయిచంద్ తండ్రి తన కొడుకుపై పాడిన పాట సభికులను కంటతడి పెట్టించింది. కవులు, కళాకారులు సాయిచంద్‌పై రూపొందించిన సీడీని మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఆవిష్కరించారు.

లోకం పోకడ



వానకాలం

	గరిష్ఠం	కనిష్ఠం
రంగారెడ్డి	34.9°c	22.8°c
మెదక్	34.2°c	23.7°c
నిజామాబాద్	33.1°c	25.5°c
ఖమ్మం	33.0°c	25.0°c
మహబూబ్‌నగర్	32.5°c	25.6°c
ఆదిలాబాద్	32.3°c	25.2°c
నల్లగొండ	32.0°c	24.0°c
కరీంనగర్	32.0°c	27.0°c
హైదరాబాద్	31.6°c	24.8°c
వరంగల్	29.0°c	26.0°c

ములుగు జిల్లా మల్లంపల్లిలో జగదీశ్వర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పల్లా, ఇతరులు

జగదీశ్వర్‌కు ఘన నివాళి

ములుగురూరల్, జూన్ 29 : ములుగు జిల్లా తొలి జడ్పీచైర్మన్, బీఆర్ఎస్ ఉద్యమ నాయకుడు కుసుమ జగదీశ్వర్ ప్రథమ వర్ధంతిని శనివారం నిర్వహించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ బండా ప్రకాశ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, శంకర్ నాయక్, తాటికొండ రాజయ్య తదితరులు జగదీశ్వర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి సీతక్క సైతం మల్లంపల్లికి చేరుకొని జగదీశ్వర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సొంత ఆదాయంపైనే కాంగ్రెస్ దృష్టి

- బీఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 29 (నమస్తే తెలంగాణ): ముఖ్య మంత్రి, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జీలు వారి ఆదాయం పెంచుకుంటున్నారే తప్ప.. రాష్ట్ర ఆదాయం, అభివృద్ధి విషయాన్ని పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్ నేత, అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం దివాలా అంచుల్లోకి వెళ్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్రానికి ప్రతి నెలా రూ.13 వేల కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా, గత నెలలో రూ.10 వేల కోట్లు మాత్రమే వచ్చిందని ఉదహరించారు. శనివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 32 వేల కోట్ల అప్పులు తెచ్చి ఒక్క ప్రాజెక్టుకానీ, ఒక్క కొత్త పథకాన్ని కానీ అమలు చేయలేదని మండిపడ్డారు.

మీడియా సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు ఆనంద్, మహేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత శ్రీశైల్‌రెడ్డి

విలువలు ఉంటే రాజీనామా చెయ్..

- ఎమ్మెల్యే కాలె యాదయ్యకు మాజీ ఎమ్మెల్యేలు ఆనంద్, మహేశ్ రెడ్డి సవాల్
- పార్టీ మారిన వారిపై స్పీకర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్

హైదరాబాద్, జూన్ 29 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే కాలె యాదయ్య వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆనంద్ మాట్లాడుతూ రాజకీయ విలువల గురించే మాట్లాడే యాదయ్య ఇప్పుడు పార్టీ ఎందుకు వీడారో చెప్పాలని నిలదీశారు. నమ్ముకున్న కార్యకర్తలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కేసీఆర్ దయవల్లే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని గతంలో యాదయ్య చెప్పారని గుర్తుచేశారు. చేవెళ్ల అభివృద్ధికి గతంలో కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు ఇచ్చారని, 111 జీవో కూడా ఎత్తేశారని పేర్కొన్నారు. తన ఇంట్లో నాలుగు పదవులు అనుభవిస్తున్న యాదయ్య, బీఆర్ఎస్ క్యాడర్‌కు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కోరారు. పరిగి మాజీ ఎమ్మెల్యే కే మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కన పెట్టి, బీఆర్ఎస్‌కు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలను చేర్చుకుందని విమర్శించారు. బీఆర్ఎస్ నేత పంజుగుల శ్రీశైల్‌రెడ్డి మాట్లాడుతూ రేవంత్ పాలనలో రాష్ట్రం ప్రమాదంలో పడిందని చెప్పారు.

గోదావరిఖనిలో మీడియాతో మాట్లాడుతున్న టీబీజీకేఎస్ నూతన అధ్యక్షుడు రాజిరెడ్డి

81 మందితో టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ

నూతన అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని, జూన్ 29: సింగరేణి వ్యాప్తంగా అన్ని వర్గాలకు సమన్యాయం పాటిస్తూ 81 మంది తో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నూతన సెంట్రల్ కమిటీని ఎన్నుకున్నట్టు ఆ యూనియన్ నూతన అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. శనివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కమిటీ చీఫ్ జనరల్ సెక్రటరీగా ఖమ్మం జిల్లా కొత్తగూడెంకు చెందిన కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ వాసి కే సురేందర్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రామగుండం డివిజన్-2కు చెందిన మాదాసు రా మ్మూర్తి, సీనియర్ ఉపాధ్యక్షుడిగా నూనె కొమురయ్య, ఉపాధ్యక్షులుగా బడికల సంపత్‌కుమార్, ధ రావత్ మంగీలాల్, జంగిలి రవీందర్, నల్లవెల్లి సదానందం, కుశన వీరభద్రం, సీహెచ్ ప్రభాకర్‌రెడ్డి, అధికార ప్రతినిధిగా పర్లపల్లి రవి, కోశాధికారిగా లావుడియా వెంకటేశ్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులుగా ఎండీ జాహిద్‌పాషా, బండి రమేశ్, రాజశేఖర్, ఎస్ రంగనాథ్, పింగిలి సంపత్‌రెడ్డి, సంయు క్త కార్యదర్శులుగా చిల్వారి సతీశ్, పానుగంటి సత్త య్య, బేతి చంద్రయ్య, సిద్దంశెట్టి సాజన్, దాసరి శ్రీనివాస్, వాసికార్ల కిరణ్‌కుమార్, రత్నం, అవినాష్, ప్రవీణ్‌కుమార్ నియమితులయ్యారు. ముఖ్య కార్యనిర్వాహక కార్యదర్శులుగా చల్లా రవీందర్‌రెడ్డి, వొద్నాల రాజయ్య, ఇందూరి సత్యనారాయణ, అనుముల సత్యనారాయణ, పొగాకు రమేశ్, మునిగాల రమేశ్‌బాబు, పోలాడి శ్రీనివాసరావు, వారణాసి గౌరీపతి, ఇనుముల సత్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శులుగా పెండ్లి అన్వేష్, సీహెచ్ వెంకటరమణ, కేవీ రామకృష్ణ, అచ్చు శ్రీనివాస్‌రెడ్డి, షేక్ ముస్తాన్, రఘోత్తంరెడ్డి, బూర్గుల రవికుమార్, ఊరెడ్డి రమేశ్, రాజేశంతోపాటు 37 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించినట్టు తెలిపారు.

ఏకపక్ష విచారణ

మొదటిపేజీ తరువాయి...

ప్రభుత్వాల మధ్య ఎక్కడైనా లంచం తీసుకునే అవకాశం ఉంటుందా? అని ప్రశ్నించారు. జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌కు రాసిన లేఖలో పలు కీలక అంశాలను సోదాహరణంగా జగదీశ్‌రెడ్డి వివరించారు.

ఒప్పందాలకు ఇదీ నేపథ్యం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్తు రంగ పరిస్థితిని కమిషన్‌కు రాసిన లేఖలో జగదీశ్‌రెడ్డి వివరించారు. రాష్ట్ర విభజన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం అప్పటికే అందుబాటులో ఉన్న విద్యుత్తులో 53.89% తెలంగాణకు, 46.1.1% ఏపీకి కేటాయించిందని, అదే దామాషాలో పదేండ్లపాటు విద్యుత్తును వినియోగించుకోవాలని నిర్దేశించిందని వివరించారు. 2014 జూన్ 2 నాటికి రాష్ట్రానికి 2700 మెగావాట్ల విద్యుత్తు కొరత ఉండేదని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి వచ్చిన 400 మెగావాట్ల సీలేరు జలవిద్యుత్తు కేంద్రాన్ని ఏపీ ప్రభుత్వం కేంద్రంలో లాబీయింగ్ చేసి బలవంతంగా గుంజుకున్నదని పేర్కొన్నారు. దీంతో తెలంగాణ విద్యుత్తు పరిస్థితి మరింత దిగజారడమే కాకుండా విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావలసిన విద్యుత్తును ఇవ్వకుండా ఇబ్బందుల్లోకి నెట్టిందని ఆరోపించారు. పరిశ్రమలకు మూడు రోజుల పవర్ హాలిడేస్‌తోపాటు, భారీగా విద్యుత్తు కోతలు ఉండేవని చెప్పారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్ ప్రభుత్వం మొదట విద్యుత్తు రంగంపై దృష్టిపెట్టి 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందించే చర్యలకు ఉపక్రమించిందని తెలిపారు. కొత్త విద్యుత్తు ప్రాజెక్టులను వేగంగా నిర్మించాలని, తక్షణమే సంక్షోభం నుంచి బయటపడేందుకు దేశంలో అందుబాటులో ఉన్న విద్యుత్తును త్వరితగతిన కొనుగోలు చేయాలని విద్యుత్తు సంస్థలను ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్తును తెచ్చుకొనేందుకు ఉన్న అవకాశాలపై ఆ రాష్ట్రంతో తెలంగాణ ప్రభుత్వం, విద్యుత్తు సంస్థల అధికారులు చర్చించినట్టు తెలిపారు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్తును తీసుకొనిరావడానికి ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయని వివరించారు. ఆ సమయంలోనే కేంద్ర ప్రభుత్వ సంస్థ పీజీసీఐఎల్‌తో మన విద్యుత్తు సంస్థల అధికారులు సంప్రదింపులు జరిపిన విషయాన్ని ఆ లేఖలో సోదాహరణంగా వివరించారు. ఆ సమయంలో ఉత్తరాది రాష్ట్రాలతో అనుసంధానం చేసుకోవడానికి దక్షిణాది రాష్ట్రాల మధ్య తీవ్రమైన పోటీ నెలకొన్నదని వివరించారు.

ఛత్తీస్‌గఢ్ ఒప్పందంతో తెలంగాణకు మేలే...

తెలంగాణ విద్యుత్తు సంస్థలు విద్యుత్తు కొనుగోలు కోసం ఓపెన్ టెండర్లకు ఆహ్వానిస్తే, ఏపీ విద్యుత్తు సంస్థలు చట్టప్రకారం తెలంగాణకు ఇవ్వాల్సిన విద్యుత్తును ఇవ్వకపోవడమే కాకుండా, ఆ టెండర్‌లో పాల్గొని యూనిట్ ధరను రూ. 5.35 కోట్ చేశాయరని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయాలన్నీ పరిశీలించినప్పుడు పీజీసీఐఎల్ లైన్లో వాటా కొనుగోలు వల్ల కానీ, ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్తు కొనుగోలు వల్ల కానీ తెలంగాణకే మేలు జరిగిందని, ఎటువంటి నష్టం జరగలేదన్నారు.

రికార్డు సమయంలో కొత్తగూడెం ప్రాజెక్టు పూర్తి

సబ్ క్రిటికల్ టెక్నాలజీ ద్వారా నిర్మించిన భద్రాద్రి విద్యుత్తు కేంద్రం ఆనాడున్న చట్టాలకు, నిబంధనలకు లోబడే జరిగిందని జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యుత్తు విషయంలో ఆనాడున్న సంక్షోభ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని జెన్‌కో ఆధ్వర్యంలోనే విద్యుత్తు ప్రాజెక్టులను త్వరితగతిన నిర్మించాలని నిర్ణయించినట్టు తెలిపారు. బీహెచ్ఈఎల్ అతి తక్కువ కాలంలో నిర్మాణం పూర్తి చేసేందుకు ముందుకొచ్చిందని వివరించారు. అనేక చర్చలు, సంప్రదింపుల్లో భాగంగా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ద్వారా 800 మెగావాట్ల ప్లాంటు నిర్మాణానికి కేవలం నాలుగేండ్లు పడుతుందని, తాము రెండేండ్లలో ప్రాజెక్టును పూర్తి చేసి 1080 మెగావాట్ల విద్యుత్తును అందిస్తామని, 2017 మార్చిలోపే నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చిందని వివరించారు. నాడు ఎన్టీపీసీ వంటి ప్రభుత్వరంగ సంస్థలతోపాటు దేశంలో తయారయ్యే విద్యుత్తు 90 శాతంపైగా సబ్ క్రిటికల్ టెక్నాలజీతోనే నిర్మిత మయ్యాయనే విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. దేశంలో అప్పటికే 17 విద్యుత్తు ప్రాజెక్టులు సబ్ క్రిటికల్ టెక్నాలజీతోనే నిర్మాణంలో ఉన్నాయని ఉదహరించారు. వాటి కన్నా ముందే మణుగూరు ప్రాజెక్టు పూర్తి చేస్తామని బీహెచ్ఈఎల్ ముందుకొచ్చిందని తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థలకు నామినేన్‌పై పనులు అప్పగించే అవకాశం ఉన్నందున ఆలస్యం చేయకుండా కొత్తగూడెంలో 800 మెగావాట్ల ప్రాజెక్టు, మణుగూరులో నాలుగు 270 మెగావాట్ల ప్రాజెక్టుల నిర్మాణానికి బీహెచ్ఈఎల్, జెన్‌కో ఒప్పందాలు చేసుకున్నాయన్నారు. కొత్తగూడెం ప్రాజెక్టును బీహెచ్ఈఎల్ 48 నెలల్లోనే పూర్తి చేసిందన్నారు. మణుగూరు విషయంలో ఎన్జీటీ స్టే విధించడం, కొవిడ్ వల్ల కొంత ఆలస్యమైందని వివరించారు. సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ప్లాంట్లను కూడా 50% పీఎల్ఎఫ్‌ఏతో నడుపాలని కేంద్రం ఇచ్చిన మెమోతో సూపర్ క్రిటికల్, సబ్ క్రిటికల్ టెక్నాలజీల వాదానికి అర్థమే లేకుండా పోయిందని పేర్కొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న జగదీశ్‌రెడ్డి. చిత్రంలో మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి

ఇరు రాష్ట్రాల సీఎంల సమక్షంలో..

పీజీసీఐఎల్ నిబంధనల ప్రకారం మొదట వచ్చినవారికే మొదటి అవకాశం ఇచ్చే వీలున్నదని, ఏదో ఒక ప్రాజెక్టు నుంచి విద్యుత్తు కొనుగోలు ఒప్పందం ఉండి తీరాలన్న నిబంధన కూడా ఉన్నదని జగదీశ్‌రెడ్డి వివరించారు. విద్యుత్తు అవసరాలు, దక్షిణాది రాష్ట్రాల మధ్య నెలకొని ఉన్న పోటీ వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని పీజీసీఐఎల్ నిబంధనలకు లోబడి ఛత్తీస్‌గఢ్‌తో ఇరురాష్ట్రాల సీఎంల సమక్షంలో ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య ఎంవోయూ కుదిరిందన్నారు. తెలంగాణ ఈఆర్సీ ఛత్తీస్‌గఢ్ నుంచి కొనుగోలు చేసే విద్యుత్తు ధర రూ.3.90గా నిర్ణయించిందని గుర్తుచేశారు. ఆ సమయంలో రాష్ట్రం వివిధ సంస్థల నుంచి తీసుకుంటున్న విద్యుత్తుకు యూనిట్‌కు రూ.5 నుంచి రూ.17 వరకు చెల్లించిందని ఉదహరించారు. అదే సమయంలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు టెండరు పద్ధతిలో యూనిట్‌కు రూ.4.94ల చొప్పున కొనుగోలు చేయడానికి పీపీఏ(ఐపీపీ)లు చేసుకున్నాయని పేర్కొన్నారు. రామగుండం ఎన్టీపీసీ ద్వారా జనవరి 2024 నుంచి మన రాష్ట్రానికి ఇస్తున్న 1600 మెగావాట్ల విద్యుత్తుకు యూనిట్‌కు రూ.5.60 పైగా చెల్లిస్తున్న విషయాన్ని కమిషన్ దృష్టికి తెచ్చారు.

సిమెంట్ కంపెనీలు ముందుకు రావడంతో...

రైతులకు కూడా 24 గంటల విద్యుత్తును అందించాలనే లక్ష్యంతో వేగంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ జిల్లా దామరచర్లలో 4000 మెగావాట్ల అల్ట్రా మెగా పవర్ ప్లాంటు (యూఎంపీపీ) నిర్మాణం చేపట్టాలని నిర్ణయించిందని జగదీశ్‌రెడ్డి వివరించారు. విద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణానికి భూమి, నీరు, రోడ్డు రవాణా, రైలు రవాణా సౌకర్యాలు ముఖ్యమైనవని, అయితే ఇందులో బొగ్గు కేటాయింపు (కోల్ లింకేజీ) పూర్తిగా కేంద్రం అధికారమని పేర్కొన్నారు. దేశంలో బొగ్గుతో విద్యుత్తు తయారు చేసే ప్లాంట్లు అన్నీ విధిగా 10% విదేశీ బొగ్గును వాడాలని, ప్లాంటు నుంచి భారీగా వెలువడే ఫ్లైయాష్‌ను వెంటవెంటనే డిస్పోజ్ చేయాలన్న ఎన్జీటీ నిబంధన కూడా ఉన్న విషయాన్ని ఆయన లేఖలో ఉదహరించారు. ఫ్లైయాష్‌ను వెంటవెంటనే తీసుకొనిపోవడానికి సిమెంట్ కంపెనీలు ముందుకొచ్చిన విషయాన్ని ఉటంకించారు. విదేశీ బొగ్గు వాడాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనను కఠినంగా అమలు చేసినా పోర్టులన్నింటికీ అతి చేరువలో ఉన్న ప్రాంతం దామరచర్ల అని, అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకునే యూఎంపీపీ నిర్మాణం పూర్తిగా సహేతుకమైనదని స్పష్టం చేశారు. ఏ ఒక్క భారీ పరిశ్రమ కూడా లేని నల్లగొండకు విద్యుత్తు ప్రాజెక్టు రావాలన్న జిల్లా ప్రజల కోరికను నాడు మంత్రిగా ఉన్న తాను కేసీఆర్ దృష్టికి తీసుకొచ్చానని, ఈ నేపథ్యంలో నాటి దార్శనిక ప్రభుత్వం తీసుకున్న అద్భుత నిర్ణయంగా జిల్లా ప్రజలు భావించారని ఉదహరించారు. దేశంలో కొన్ని విద్యుత్తు ప్లాంట్లు విదేశీ బొగ్గుతో నడుస్తున్నాయని ఉదహరించారు. బొగ్గు ఉన్న చోటే విద్యుత్తు ప్లాంటు నిర్మించాలనేది అర్థ రహిత వాదన అని జగదీశ్‌రెడ్డి కొట్టిపారేశారు.

అసాధారణ విజయాలను కప్పిపుచ్చలేరు

విద్యుత్తు రంగంలో కేసీఆర్ ప్రభుత్వం సాధించిన అసాధారణ విజయాలకు మసిపూసే ప్రయత్నంలో భాగంగానే ఆరోపణలు చేస్తున్నారని జగదీశ్‌రెడ్డి కొట్టిపారేశారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్తు వల్ల తెలంగాణ రాష్ట్రం 3.5 కోట్ల టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేసి దేశానికి అన్నపూర్ణగా మారిందని కొనియాడారు. ఇంటింటికీ సురక్షితమైన తాగునీరు అందించడం వెనుక విద్యుత్తు రంగ విజయం ఉన్నదని తెలిపారు. వేలాది పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొనిరావడం వల్ల దాదాపు 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించి అనేక రంగాల్లో తెలంగాణ దేశంలో అగ్రస్థానంలో నిలిచిందని వివరించారు. రాష్ట్రం నుంచి రూ.57 వేల కోట్లుగా ఉన్న ఐటీ ఎగుమతులు రూ.2.41 లక్షల కోట్లకు పెరగడంతోపాటు తలసరి ఆదాయం పెరుగుదల వెనుక కూడా విద్యుత్తు రంగ విజయమే ఉన్నదని స్పష్టంచేశారు. రాష్ట్రంలో తలసరి విద్యుత్తు వినియోగం నాడు 1196 కిలోవాట్ అవర్స్ ఉండగా నేడు అది 2349 కిలోవాట్ అవర్స్‌కు పెరిగిందని దీనికి కేసీఆర్ ప్రభుత్వం అనుసరించిన విధానమే కారణమని స్పష్టం చేశారు.

ఏకపక్ష కమిషన్

విచారణ సమయంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ విచారించాలనే విషయం తెలిసినా జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఒప్పందాలు ఆనాటి తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రులు కేసీఆర్, రమణ్‌సింగ్, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ అధికారులు, విద్యుత్తు సంస్థల అధికారుల మధ్య జరిగాయని వివరించారు. భద్రాద్రి ప్లాంటుకు కేంద్ర ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు వచ్చాయని, అందులో కేంద్ర మంత్రులు, అధికారులు భాగస్వాములు అవుతారనే విషయం కమిషన్‌కు తెలుసని పేర్కొన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యం కావడానికి ఎస్జీటీ స్టే విధించడంతోపాటు వివిధ శాఖల నుంచి రావలసిన అనుమతుల్లో జాప్యమే కారణమని వివరించారు. విచారణాంశాల్లో భాగస్వాములైన అందరినీ విచారిస్తేనే కమిషన్ సరైన నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇరు పక్షాల అభిపాయాలను పరిగణనలోకి తీసుకోకుండా కొద్దిమందితో మాత్రమే సమాచారం తీసుకుని మీడియా సమావేశం నిర్వహించి ఒకపక్షం వాదనలతో జస్టిస్ నర్సింహారెడ్డి ఏకీభవించడం బాధాకరమని పేర్కొన్నారు. కమిషన్ అలా వ్యవహరించడం వల్ల తమ రాజకీయ ప్రత్యర్థులు కక్షపూరితంగా చేసిన నిరాధార, అర్థరహిత ఆరోపణలకు ఊతమిచ్చినట్టు అయిందని ఆవేదన వ్యక్తంచేశారు. జస్టిస్ నర్సింహారెడ్డి మీడియా సమావేశం తరువాత ప్రధాన పత్రికల్లో ప్రధాన శీర్షికగా రూ.6 వేల కోట్ల నష్టం కథనాలు ప్రచురితం కావడం, ఆ సమాచారం ఎవరి ద్వారా వచ్చింది? ఏ ఆధారాలతో ఆ వార్తను ప్రచురించారు? తదితర అంశాలన్నీ కూడా విచారణలో భాగం కావాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. ఇలా చేయకపోతే కేవలం గత ప్రభుత్వాన్ని, కేసీఆర్‌ను బద్నాం చేయడం కోసమే విచారణ జరుపుతున్నట్టు తాము భావించాల్సి వస్తుందని స్పష్టంచేశారు. తెలంగాణ బిడ్డగా వాస్తవాలు ప్రజలకు నిస్పక్షపాతంగా ఉండాలని భావించిన తమకు జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ఏకపక్షంగా నివేదిక ఇవ్వబోతున్నదనే విషయం స్పష్టమైందని ఆక్షేపించారు. ఆనాటి ప్రభుత్వంపై, కేసీఆర్‌పై కమిషన్ వ్యతిరేక భావనతో ఉన్నట్టు తేలిపోయిందని ఆరోపించారు. తమ రాజకీయ ప్రత్యర్థులు చేసిన వాదనలతో కమిషన్ ఏకీభవించినట్టు జస్టిస్ నర్సింహారెడ్డి మాటలతో తేలిపోయిందని పేర్కొన్నారు. కమిషన్ విచారణ సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా సాగుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

అనుమానాలకు తావేలేదు

పీజీసీఐఎల్ లైన్‌లో వాటా కొనుగోలు, చెల్లింపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్తు కొనుగోలు, చెల్లింపులు, మణుగూరు, యాదాద్రి విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణంలోని హేతుబద్ధత విషయంలో ఎక్కడా ఎటువంటి అనుమానాలకు తావులేదని జగదీశ్‌రెడ్డి స్పష్టంచేశారు. ప్రభుత్వానికి, ప్రభుత్వానికి మధ్య, ప్రభుత్వ రంగ సంస్థకు మరో ప్రభుత్వ రంగ సంస్థకు మధ్య జరిగిన ఒప్పందాల్లో ప్రజాధనం దుర్వినియోగానికి అవకాశమే లేదనే కమిషన్‌కు కూడా తెలుసునని పేర్కొన్నారు. వీటిపై గతంలో శాసనసభలో పూర్తిస్థాయిలో చర్చ జరిగిందని వివరించారు. ఈఆర్సీ వద్ద కూడా ప్రస్తుతం ఆరోపిస్తున్న వ్యక్తులు వారి అనుమానాలను, అభ్యంతరాలను వ్యక్తీకరించారని, వాటన్నింటినీ విచారించిన తర్వాతే ఈఆర్సీ తన నిర్ణయాలను ప్రకటించిందని స్పష్టంచేశారు.

బీటీపీఎస్‌లో పిడుగుపాటుతో అగ్నిప్రమాదం

- ఒకటో యూనిట్ విద్యుత్తును నిలిపివేసిన సిబ్బంది
- మంటలను అదుపు చేసిన అగ్నిమాపక శాఖ
- నష్టం రూ.కోట్లల్లో ఉండే అవకాశం

మణుగూరు టౌన్, జూన్ 29 : పిడుగుపాటుతో జీటీ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద అగ్ని ప్రమాదం సంభవించి మంటలు చెలరేగడంతో రూ.కోట్లలో నష్టం వాటిల్లింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరులోని భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రంలో గల ఒకటో యూనిట్‌పై శనివారం రాత్రి పిడుగుపడింది. దీంతో ఒక్కసారిగా మంటలు